కథ

# అందరూ అందరే!

''నాన్నా! ట్యూషన్ పిల్లలంతా వచ్చి ఒకటే గొడవ చేస్తున్నారు. ఆ మొక్కల పని త్వరగా పూర్తిచేసి రాకపోతే వాళ్ళు ఇల్లుపీకి, పందిరేస్తారు'' మొక్కలకి నీళ్ళుపోస్తున్న తండ్రి రామారావుని కేకేసింది అతని పెద్దకూతురు కమల.

''ఇదుగో తల్లీ! వచ్చేస్తున్నాను. అయిపోయింది'' ఆయన గబగబా చేతులు కడుక్కుని పంచెతో తుడుచుకుంటూ వచ్చి, డాబామీదకి చేరుకున్నారు.

గవర్నమెంట్ స్కూల్లో లెక్కల మాస్టారుగా పనిచేసి రిటైరయి రెండు నెలలయింది. ఉద్యోగంలో ఉన్నన్నాళ్ళూ క్షణం ఖాళీ లేదు. ఇప్పుడయినా కృష్ణా రామా అనుకుంటూ గడపాలని ఆయన ఆశ. అయితే కమల ధర్మమాని అది తీరడం లేదాయనకి.

రామారావు మాస్టారుకి ఇద్దరు అమ్మాయిలు. ఒక అబ్బాయి. సామాన్య మధ్యతరగతి జీవితం. తన జీతం, ట్యూషన్ల రాబడితోనూ అమ్మాయిలు కమల విమలలని డిగ్రీ దాకా చదివించి, మంచి సంబంధాలు చూసి పెళ్ళిళ్ళు చేసేరు. అబ్బాయి మురళి కూడా తెలివైనవాడు. బాగా చదువుకుని మద్రాసులో మంచి కంపెనీలో ఉద్యోగంలో స్థిరపడ్డాడు. అతనికి దగ్గర బంధువుల అమ్మాయిని చూసి పెళ్ళి చేసారు.

పెద్దకూతురు కమల భర్త రాజమండ్రి ఆర్టీసీలో ఉద్యోగం. స్వంత ఇల్లు ఉంది. ఇద్దరు అబ్బాయిలు టెన్త్, నైన్త్ చదువుతున్నారు. కానీ వాళ్ళకి చదువు మీదకన్నా ఆటల మీద ధ్యాస ఎక్కువ.

చిన్న కూతురు విమల భర్త ఏలూరులో బేంక్‌లో పనిచేస్తున్నాడు. వాళ్ళకి ఇద్దరు పిల్లలు. ఒక అబ్బాయి, ఒక అమ్మాయి. పాప చిన్నపిల్ల కావడం-ఆమె కూడా ఈ మధ్య ఏదో చిన్న స్కూల్లో టీచరుగా చేరి, కుదరక మళ్ళీ మానేసింది.

రామారావుగారి భార్య తులసమ్మ చాలా నెమ్మదస్తురాలు. ఆయన సంపాదన చూసి చూసి జాగ్రత్తగా ఖర్చు పెట్టేది. తనకిది కావాలని ఏనాడూ అడిగేది కాదు. పిల్లలు, చదువులు, పెళ్ళిళ్ళు, తర్వాత పురుళ్ళు, పండగలు- ఏదో ఒకటి ఖర్చులు అలా వస్తూనే ఉండేవి. అందుకనే ఆయన రిటైరయ్యేలోగా ఒక స్వంత ఇల్లు ఏర్పాటు చేసుకోలేకపోయారు. ఆయన కోడలు రమ కూడా మద్రాసులోనే ఏదో బేంక్‌లో పనిచేస్తోంది. వాళ్ళకీ ఇద్దరు పిల్లలు. పెద్దపాపని స్కూల్ బస్‌లో స్కూల్‌కి పంపిస్తారు. బాబుని చైల్డ్‌కేర్ సెంటర్‌లో దింపి, తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు తీసుకొస్తారు. వాళ్ళమట్టుకి వాళ్ళు కూడా ఎప్పుడూ బిజీగానే ఉంటారు. రమ పెద్దగా ఎవరితోనూ కలిసే తత్వం కాదు. కొంచెం అంటీ ముట్టనట్లుగా ఉంటుంది. తులసమ్మకి ఈ తీరు నచ్చకపోయినా ఎప్పుడూ బయటపడదు.

ఆ ఏడాది చివర్లో డిశెంబరులో ఆయన రిటైరయ్యారు. వచ్చే పెన్షనుతో విశాఖపట్నంలో అద్దె ఇంట్లో ఉంటూ గడపడం కొంచెం ఇబ్బందే. ట్యూషన్లు చెప్పే ఓపిక లేక మానేద్దాం అనుకున్నారు. పండగ శలవులు ఇవ్వగానే కూతుళ్ళు, అల్లుళ్ళు, కొడుకు, కోడలు, మనవలు అంతా వచ్చేరు. ఎలాగూ ఖాళీయే కదా? ఇల్లంతా ఎంతో సందడిగా వుంది. పండగ ఎంతో సరదాగా గడిచిపోయింది. రామారావుగారు అందరికీ బట్టలు కొన్నారు. పండగ రోజు సాయంత్రానికే కొడుకు, కోడలు పిల్లలు బయలుదేరారు. ఇంకా మూడు రోజులు శలవులు ఉన్నాయి కదా? ఉండమని ఎంత చెప్పినా కోడలు రమ వినలేదు. అంతమంది మధ్య హడావుడి, గోల ఆమెకి నచ్చలేదు. ఆ చిన్న ఇంట్లో ఉండడం చికాకేసింది. రిటైరయిపోయేరుకదా? రమ్మంటారేమో ఎప్పుడూ హైదరాబాదు వెళ్ళలేదు. వెళ్తే బాగుండునని మనసులో తులసమ్మ అనుకుంది. కానీ వాళ్ళు మాటవరసకైనా రమ్మనిగానీ, మీకు డబ్బులవీ సరిపోతాయా అనిగానీ అనలేదు.

కమల, విమల రుసరుస లాడేరు. ''ఏం? వచ్చి ఓ నెల రోజులు ఉండమంటే వీళ్ళ సొమ్మేం పోతుందని భయం ఏమో? కనీసం పెద్దవాళ్ళకి ఓ జత బట్టలయినా తేలేదు. ఏం డబ్బు మనుషులో బాబూ'' అంది కమల.

''ఏం కాదు. మనందరికీ తేవాలి కదా! అందుకే మొత్తం ఎగ్గొట్టేసాడు. ఎంతయినా వీడు మరీ పెళ్ళాం చాటు పిల్లిలా తయారయ్యేడు'' అంది విమల.

అన్నీ విని రామారావుగారు నవ్వి, ''మమ్మల్ని తమతో వచ్చేయమని మురళి నాతో చెప్పేడమ్మా! నాకే ఏం తోచదని రానన్నాను'' అన్నారు. అది అబద్ధం అని అందరికీ తెలుసు. మాట్లాడకుండా ఊరుకున్నారు.

ఇంకో రెండు రోజులయ్యేక ఆడపిల్లలిద్దరూ అల్లుళ్ళు కూడా బయలుదేరారు. వాళ్ళు మాత్రం, ''ఇంత వరకు మీరు మా ఊరు రాలేదు. ఇప్పుడు రండి.'' అని పిలిచేరు.

''కొన్నాళ్ళు పోయేక వస్తాం తల్లీ'' అన్నారాయన.

ఓ నెల గడిచింది. పెద్దమ్మాయి కమల తండ్రిని రమ్మని ఒకటే ఉత్తరాలు రాస్తోంది. ఎందుకో తెలీదు. ''మీరు రండి నాన్నా'' అని మాత్రమే రాస్తుంది. తన తల్లి ఊసు రాయదు. ఈ వయసులో భార్యని ఒక్కర్తినీ వదిలి తను ఒక్కడూ వెళ్ళడం ఇష్టం లేక ఊరుకున్నారు.

ఈలోగా చిన్నమ్మాయి విమల ''ఇంట్లో పిల్లలిద్దరితో చాలా ఇబ్బందిగా ఉంది. కొన్నాళ్ళు అమ్మని పంపించండి నాన్నా'' అంటూ రాసింది.

ఆయన నవ్వుకున్నారు. ''ఇద్దరికీ చెరొకరితోనూ అవసరం వచ్చిందన్నమాట'' అనుకున్నారు.

ఎలాగయితేనేం? సమస్య తీరింది కదా! అనుకుని, సామాన్లు అన్నీ సర్దేసి, ఓ రోజు భార్యని ఏలూరులో చిన్నమ్మాయి దగ్గరకి తీసికెళ్ళి దింపి, తాను రాజమండ్రి వచ్చేరు. వచ్చేక ఓ నాలుగు రోజులు బాగానే కబుర్లు చెప్పుకుంటూ గడిపేసారు. కమల భర్త మంచివాడే కానీ, కొంచెం డబ్బు మనిషి. ఆ సంగతి ఆయనకి తెలుసు. తననెందుకు రమ్మందో మాత్రం అర్ధం కాలేదు. తర్వాత ఒక రోజు పిల్లల్ని తిడుతోంది. ''వెధవల్లారా! ఎప్పుడూ అలా ఆటలాడకపోతే టెన్త్ పరీక్షలు దగ్గర పడుతున్నాయి. తాతయ్య దగ్గర కూర్చుని కాస్త లెక్కలు చెప్పించుకోవచ్చు కదా!'' అది విన్న రామారావుగారు వెంటనే మనవలిద్దర్నీ పిలిచి వాళ్ళ పుస్తకాలు తీసి లెక్కలు, ఇంగ్లీషు చెప్పడం ప్రారంభించేరు. మొదట్లో నసపెట్టినా, క్రమంగా ఆయన చెప్పే తీరు నచ్చడం మూలాన ఇద్దరూ కుదురుగా కూర్చుని శ్రద్ధగా చదువుకోసాగేరు. కమల సంతోషించింది. ఆ నెలలో జరిగిన యూనిట్ టెస్టుల్లో ఇద్దరికీ మంచి మార్కులు వచ్చేయి. ''హమ్మయ్య! ఎంత డబ్బు పోసి ట్యూషన్ పెట్టించినా లొంగలేదు వీళ్ళు. పైగా ఖర్చులేకుండా ఇప్పుడు శుభ్రంగా చదువుసాగుతోంది. ఇంక ఆ పనికి మాలిన ట్యూషన్ మానిపిస్తే నెలలో ఐదారు వందలు మిగుల్తాయి'' అనుకున్నారు భార్యాభర్తలిద్దరూ.

అంతే. వెంటనే అది అమ జరిపేసింది. అంతేకాదు. ఆమె ఇంకాస్త చు గ్గా ఆలోచించింది. 'ఈయనకి ఎలాగూ ట్యూషను చెప్పే అలవాటుంది. అదెందుకు వ నిపించాలి?' వెంటనే తమ పిల్లల ఫ్రెండ్స్‌ని కూడా ''మా ఇంట్లో మంచి ట్యూషన్ మాస్టా న్నారు. మీరు కూడా వచ్చి చేరండి'' అని క ర్లు పెట్టింది. అంతా 'సరే' అన్నారు. అదీ సం ి.

రామారావుగారు కాస్త వి(శాం గా కూర్చుంటే చూడలేదు. ఓ వార లోగానే వెళ్ళి పోదామనుకున్నాడు. ఈలోగా ట్యూషన్లు అప్పచెప్పింది. ''టెన్త్ పరీక్షలు అ నీండి నాన్నా! పిల్లలు ఇప్పుడే కాస్త (శద్ధ పెడుతు న్నారు. అయినా అక్కడేం పని మీకు? అద్దె దండు క్కదా! మీరు మాకేం బరువు కాదు.




ఇక్కడే ఉండండి. నేనూ కొడుకునే అనుకోండి!'' అంటూ తెగ కబుర్లు చెప్పింది.

అల్లుడు మొహమాటంగా నవ్వి, ''కమల చెప్పిందీ రైటే. ఇది మీ ఇ అనుకోండి'' అన్నాడు- కమల వేపు ఓసారి కోపంగా చూసి బయటికి వెళ్ళిపోయేడు.

ఓరోజు ఉదయాన్నే కవ ల ఎవరితోనో గొడవ పడుతోంది. ఇంత ద్దున్నే ఏంటా గొడవ? అనుకుంటూ బెడ్‌రు ంలోంచి ఆమె భర్త, హాల్లోంచి రామారావు రూ బయటికి వచ్చేరు.

పాలు తెచ్చి ఇచ్చే అబ్బాయి ి తిడుతోంది. ''రోజూ ఆలస్యంగా తెస్తున్నా . ఇలా అయితే నువ్వు తేవద్దు. మేం తెచ్చుకోగ ు''

ఆ అబ్బాయి ''ఏంట సీ. ఒక్కరోజేగా లేటయింది? రేపట్నుంచి కొం ెం త్వరగా తెస్తాలెండి'' ఇంకా ఏదో చెప్పబోతున్నా వినిపించుకోలేదు. ''అక్ఖర్లేదన్నాను! ఫో!'' అంటూ అరిచింది.



''సరే! రేపట్నుంచి తెమ్మన్నా తేను. మీరే తెచ్చుకోండి'' అంటూ విసురుగా వెళ్ళిపోయేడు. ఆ మర్నాటి నుండి ఉదయాన్నే లేచి పాలప్యాకెట్లు తేవడం, ఆ చేత్తోనో పేపరు కూడా తెచ్చుకోవడం రామారావుగారు అలవాటు చేసుకున్నారు.

సాయంత్రం నాలుగ్గంటలప్పుడు వరండాలో అటూ ఇటూ పచార్లు చేస్తుంటే కమల పిలిచింది. ''నాన్నా ఖాళీయే కదా!''

''అవునమ్మా! ఏం? ఏమైనా పనుందా?''

''అబ్బేం! ఏం లేదు. మొక్కలకి కాస్త నీళ్ళు... నాకు నడుం నొప్పిగా వుంది. అవన్నీ చచ్చిపోతాయి అని, నీకు ఓపికలేకపోతే ఫరవా లేదు నాన్నా! నేనే ఎలాగో అలాగ..''

''అయ్యో! నాకేం పనమ్మా! నేను ఆ సంగతి చూస్తాన్లే! నువ్వు రెస్టు తీసుకోమ్మా!'' అంటూ

**కె. రాజేశ్వరి**

పెరట్లోకి వెళ్ళేరు. అప్పటి నుండి ఆ పనీ ఆయన స్వంతం అయింది. అలాగే బజారుకి వెళ్ళి కూరలు తేవడం కూడా అలవాటు చేసుకున్నారు. ఇదివరకెప్పుడూ ఈ పన్లు చెయ్యలేదు. అన్నీ తులసమ్మే చూసుకునేది. ఇప్పుడు ఇవి కొత్తగా నేర్చుకున్నారు. ఆయనేం అనుకోలేదు. మన పని మనం చేసుకుంటే తప్పేంటి? అనుకున్నారు.

చూస్తుండగానే ఓ నెల గడిచిపోయింది. చిన్న కూతురు దగ్గర నుండి ఉత్తరం వచ్చింది. అమ్మ బాగానే వుంది, అమ్మ వచ్చేక నాకెంతో సుఖంగా ఉంది అంటూ తన పిల్లల కబుర్లు అవీ ఏవో అన్నీ రాసింది. సంతోషించేరాయన. చివర్లో ఓ ముక్క రాసింది ''నాన్నా! మీరు బొత్తిగా అమ్మకి డబ్బులేం ఇచ్చినట్లు లేదు. అమ్మకి ఏవో పూజలూ, పునస్కారాలు ఉంటాయి కదా? మమ్మల్ని అడగడానికి మొహమాట పడుతోంది. మీకు పెన్షను వస్తుందిగా? సగం అమ్మ ఖర్చులకి పంపండి. ఊరికే వుంటున్నానని అమ్మ ఫీలయిపోతోంది'' అని రాసింది.

ఆయన ఆలోచనలో పడ్డారు. నిజమే. తనకీ తట్టలేదు. ఇంకో నాలుగు రోజుల్లో పెన్షను రాగానే పంపిస్తానంటూ ఉత్తరంరాసి, అలాగే పెన్షను రాగానే సగం పంపించేసారు కూతురికి. మిగతా సగం ఇంటికి తెచ్చి తన పెట్లో పెట్టుకున్నారు.

ఓరోజు ఉదయం పాలు, పేపరు తెచ్చి పాల ప్యాకెట్టు కూతురికిచ్చి, పేపరు చదువుకుంటూ వరండాలో ఈజీఛెయిర్‌లో కూర్చున్నారు. అల్లుడింకా లేచినట్లు లేదు. కాస్సేపయాక కాఫీ అడు

గుదామని లోపలికి వెళ్ళబోతూ, తనప్రసక్తి వినిపించినట్టయ్యి ఆగిపోయేరు. అల్లుడు లేచినట్లున్నాడు.

కమలతో ''చూడు! ఊరికే మన నెత్తిమీద కూర్చుంటే పోషించే స్తోమత మనకి లేదు. పెన్షనొచ్చినట్లుంది-కొంచెం ఆ విషయం చూడు'' అంటున్నాడు.

కమల, ''ఆమాత్రం నాకు తెలీదా? అందుకేగా, నాన్నచేత మన పిల్లలతో పాటు బయటి పిల్లలక్కూడా ట్యూషను చెప్పిస్తున్నదీ? పాలబ్బాయిని మానిపించేనా? పేపరూ నాన్నే కొంటున్నారు తెలుసా?'' అంది గొప్పగా.

''అమ్మో! గడుసుదానివే. సర్లే..ఈ నెల్లో ఫోనుబిల్లు..'' గొంతు బాగా తగ్గించేడు..''హుష్..నెమ్మది-నేను చూసుకుంటాన్లెండి'' అంది.

ఇద్దరూ నవ్వుకున్నారు.

రామారావుగారు ఆశ్చర్యపోయేరు. చేసేదేం లేదు కదా? 'తులసి ఎలా ఉందో? ఒక్కసారి ఫోన్ చేస్తే?' అనుకున్నారు.

★ ★ ★

''అమ్మా! అమ్మగారు !'' అని పనిమనిషి అరుస్తుంటే విసురుగా విమల బయటికి వచ్చింది.

''ఎందుకే అలా అరుస్తావు? నాకేం చెవుడా? మెల్లిగా మాట్లాడలేవా? అయినా ఇంత పొద్దెక్కిందే? ఇప్పుడా వస్తావా? ఇంకా అలాగే నిలబడ్డావేం? లోపలకి తగలడు.'' గట్టిగా అంది.

''అది కాదమ్మా! నా కూతురికి ఒళ్ళు బాగునేదు. ఊరెల్లాలి. ఓ నాల్రోజులు పన్లోకి రాలేను. నాకో నాలుగు వందలు సర్దమ్మా! జీతంలో తీర్చేస్తాను'' అంది.

''ఏంటీ? పనిలోకి నాలుగు రోజులు రావూ పైగా నాలుగొందలు కావాలా? ఇప్పుడెలాగూ వచ్చేవుగా! ముందు అంట్లుతోమి, ఇల్లు ఊడ్చి వెళ్ళు'' అంది.

''అబ్బే! కుదరదమ్మా! బస్సుటైమయిపోద్ది నాకు డబ్బులిస్తే నాను..'' విమల గట్టిగా అరిచింది.

''నీకీమధ్య నాగాలు బాగా ఎక్కువయ్యాయి. ఇలా అయితే నువ్వు నాకేం చెయ్యక్కర్లేదు. పైగా నాలుగొందలు అప్పు ఒకటి''

''ఊరికే ఇత్తారా? పనిచేస్తున్నాగా? నా జీతం కాక ఇంకో వంద-అంతేకదమ్మా'' అదీ గట్టిగానే అంది.

''ఒక్కపైసా ఇవ్వను. నీకు ఈ నెల పూర్తిగా డబ్బులే రావసలు- ఎన్నిసార్లు ఎగ్గొట్టేవు? ఇప్పుడొచ్చి మరీ పనిచెయ్యకుండా వెళ్ళడం''

''టైము లేదమ్మా! పోనీ నా జీతం డబ్బులయినా ఇవ్వండి. నాకు బస్సు దొరకదమ్మా!''

''ఇప్పుడేం లేవు- నీ పని, వరసా నాకేం నచ్చలేదు. ఇలా అయితే నువ్వు నాకేం చెయ్యక్కర్లేదు పో'' అంది గట్టిగా.

''సర్లేవమ్మా-నాకూ ఇక్కడ

**ఊర్మిళోపాఖ్యానమ్!**

అసలు పేరు: ఊర్మిళా మటోండ్కర్

ముద్దు పేరు: రంగీలా పాప


స్పెషల్స్: శరీరాన్ని మెరుపుతీగలా మార్చగలిగే కెపాసిటీ

బోయ్(ఫ్రెండ్స్) : లేరు(ట)

ఎఫయిర్స్: లేవు (ట)

వాటెబౌట్ రాము సర్... అని అడిగితే- హి ఈజ్ మై గాడ్ ఫాదర్- అంటోంది. నమ్మాలి మరి!

-వినత



చెయ్యడం కుదర్దు. నా జీతం డబ్బులిచ్చేయండి. నానింక రేపట్నుండి పన్లోకి రాను'' అంది వెంటనే.

విమల ఆశ్చర్యపోయింది. అయినా వెంటనే తేరుకుని ''పోవే పో! నీ పనీ వద్దు, నువ్వూ వద్దు'' అని విసురుగా, ''అమ్మా'' అని తల్లిని పిలిచింది. లోపల్నుంచి అంతా వింటున్న తులసమ్మ ఆశ్చర్యంగా చూస్తోంది. ఒక్కసారి కసిరితే ఏకంగా పని మానేయడమే. రేపట్నుంచి పని మనిషి లేకపోతే ఎలా? ఇబ్బంది కదూ? ఏంటో- ఈమధ్య విమల అయినదానికీ, కానిదానికీ పనిమనిషి మీద అరుస్తూనే వుంది. అసలా అమ్మాయి నెమ్మదిగానే ఉండేది. గట్టిగా కసిరితే మానేస్తారని తెలుసు. మరి ఏం తేడా వచ్చిందోగానీ, తెగ సాధిస్తోంది. అందుకే అదీ విసిగిపోయింది.

తల్లితో విమల, ''అమ్మా! మా జీతాలింకా అందలేదు. నీకు మొన్ననే నాన్న డబ్బులిచ్చారుగా? ఓ మూడొందలుంటే ఇయ్యి! మా జీతాలు రాగానే ఇచ్చేస్తాను'' అంది.

''అయ్యో! అవేం మాటలే? నువ్వు నా దగ్గర అప్పు చెయ్యడం మళ్ళీ తీర్చడం? నా డబ్బులేంటి? పిచ్చిగా మాట్లాడకు. ఇంట్లో అవసరానికి వాడుకోపోతే ఇంకెందుకే?'' అని డబ్బులు తెచ్చి ఇచ్చింది. అసలు తన పేర ఎం.ఓ. రావడమే ఆశ్చర్యంగా వుందామెకి. డబ్బులిస్తూ, ''విమలా! దాన్ని మానిపిస్తే ఇబ్బందేమో. ఆలోచించు'' అంది.

''ఏం ఫర్వాలేదు. ఇదికాకపోతే ఇంకోర్తి దొరక్కపోదు. దీనికీమధ్య పొగరు బాగా ఎక్కువైంది. చూడు. అంతసేపు నించుందిగానీ, ఆ అంట్లు తోమిందా?'' అంది కోపంగా.

''ఏవమ్మాయ్! పొగరు, గిగరు అంటే మర్యాదగా వుండదు. మాటలు తిన్నగా రానీండి! మాటంటే పడను తెల్సా? అందుకే ఇక్కడ చెయ్యనన్నది. ఈపాటి పనికి ఇంకేడయినా మరో వంద ఎక్కువే వస్తాయి'' అంటూ ఆమె చేతిలోంచి విసురుగా డబ్బులు లాక్కుని వెళ్ళిపోయింది.

ఆరోజు నుండీ విమల హడావుడి ఇంతా అంతా కాదు. గిన్నెలవీ ముందు వేసుకుని దడదడ చప్పుళ్ళు చేస్తూ తోమడం, వంట ఆలస్యం చెయ్యడం ఈ చాకిరీ చెయ్యలేక చచ్చిపోతున్నానని దీర్ఘాలు తియ్యడం ఎక్కువయ్యేయి. అంతా చూసి తులసమ్మ ''విమలా! నీకీపన్లు అలవాటు లేదు. నేను చేస్తాను లే'' అంటూ ఆమెని లేపి గిన్నెలన్నీ త్వరగా శుభ్రంగా తోమింది. అలాగే క్రమంగా రోజూ రెండు పూటలా ఇల్లు వాకిళ్ళు తుడవడం, వాకిట్లో నీళ్ళుజల్లి ముగ్గు వెయ్యడం, పిల్లలు లేచేసరికి వేన్నీళ్ళు రెడీచెయ్యడం, వంట, టిఫిను ఏర్పాట్లు, అలా అన్నీ చేస్తూ బిజీ అయిపోయింది. విమల నోరు పెట్టుకుని అరవడం, ప్రతీదానికీ హడావుడి పడ్డం చూసే వాళ్ళెవరికయినా ''అయ్యోపాపం! ఎంత హైరానాపడిపోతోందో'' అనిపించకమానదు.

★ ★ ★

చూస్తుండగానే ఇంకో నెల గడిచిపోయింది. రామారావుగారి పుణ్యమా అని కమల పిల్లలిద్దరూ చాలా బాగా పరీక్షలు రాసేరు. తులసమ్మ పుణ్యమాని విమల మరింత బద్ధకస్తురాలి

తయారయింది. బయలుదేరడమే. ఆ ఏడాది సమ్మర్‌లో పిల్లలతో వస్తున్నామని, ఓ నాలుగు రోజులుండి అందర్నీ చూసి వెళ్ళిపోతామనీ మురళి ఉత్తరం రాసేడు. కమల, విమలా సణుక్కున్నారు. ''చూసి వెళ్తామనకపోతే అమ్మనీ, నాన్ననీ దగ్గరుంచుకుంటావని రాస్తే అన్నరు కాబోలు'' అనుకున్నారు.

ఆరోజు రానే వచ్చింది. మురళీ, రమా, పిల్లలు ముందుగా ఏలూరులో దిగి, చిన్నక్కనీ, బావగారినీ, పిల్లల్నీ, తల్లినీ చూసి నాలుగు రోజుల్లోనే తిరిగి బయల్దేరి రాజమండ్రి వచ్చేరు. అక్కడ ఒక్కక్షణం తీరిక లేకుండా తండ్రి గడుపుతున్న తీరుకి చాలా సరదా వేసిందతనికి. తర్వాత బ్యాచ్ టెన్త్‌వాళ్ళకి ముందుగానే ట్యూషన్ చెప్తున్నారాయన. మిగతా పన్లు అన్నీ మామూలే. అమ్మా, నాన్నా చెరో చోట కష్టపడ్డం చూస్తున్న మురళి ఓరోజు భార్య రమతో అన్నాడు.

''రమా! అమ్మానాన్న ఈ వయసులో చెరోచోట కష్టపడుతున్నారు. ఇద్దర్నీ మన దగ్గరే...'' నసిగేడు.

''నేనూ అదే చెప్దామనుకుంటున్నాను. మన దగ్గరే ఇద్దర్నీ ఉంచుకుందాం'' రమ మాటలకి మురళి షాకయ్యేడు. 'తన భార్యేనా? ఇలా మాట్లాడుతున్నదీ? ఏం చిత్రం? ఎలా మారిపోయింది? ఏమయిందీమెకి?'

రమ మళ్ళీ అంది. ''ఇద్దర్నీ మీ అక్కలిద్దరూ పంచుకుని సేవలు చేయించుకుంటున్నారు. మనం ఏం పట్టించుకోలేదన్న నింద మనకెందుకు? అంతా నన్నే అంటారు. నేను ముందుగా పిల్లల్నీ తీసికెళ్ళిపోతాను. మీ నాన్నగారి పెన్షను ట్రాన్స్‌ఫర్ వగైరా అన్నీ పూర్తి చేసుకుని వాళ్ళిద్దర్నీ తీసుకుని రండి. ఈలోగా నేను ఇల్లు సర్ది ఉంచుతాను'' అంది.

మురళి ఎంతో సంతోషంగా ''థాంక్స్ రమా! అన్నీ ఎంత బాగా ఆలోచిస్తావు? అందుకే నువ్వంటేనే నాకంత ఇష్టం!''

''సర్లెండి. ముందు నా ప్రయాణం ఏర్పాట్లు చూడండి'' అంది.

మురళి ఉత్సాహంగా తండ్రికీ విషయం చెప్పేడు. ఆయనకి మనసులో సంతోషంగా వున్నా పైకి ''ఎందుకురా అక్కడ మీకిబ్బందేమో. నాకు ఇక్కడ బాగా అలవాటయిపోయింది. అక్కడేం తోచదు'' అన్నారు.

''ఆ... ఈపాటి కాలక్షేపం అక్కడా దొరక్కపోదు. అదీగాక మా ఇల్లు పెద్దదే ఇప్పుడు. ఇబ్బందేం లేదు. నాతో రావాల్సిందే'' అంటూ పట్టుబట్టి అందరికీ చెప్పి ప్రయాణం ఏర్పాట్లు చేసేడు.

కమలకీ, విమలకీ అయోమయంగా వుంది. ఏమైతేనేం, మొత్తం మీద మురళి ఎంతో సంతోషంగా తల్లిదండ్రులని మద్రాసు తీసుకొచ్చి, టాక్సీలో ఇంటికి తీసుకొచ్చేడు.

## మస్త్... మస్త్... రవీనా

మస్త్ మస్త్ పాప... మత్తెక్కించే అత్తరు సీసా రవీనా చెప్పే మస్తు (టిల్లు) కబుర్లు:

★ నాకు బోయ్‌ఫ్రెండ్స్ లిస్ట్ బోల్డు
★ నా కలల్లోకి వచ్చే బోయ్ ఫ్రెండ్స్ ఎవరూ లేరు
★ నా ముద్దు పేరు మస్త్ మస్త్ పాప (ట)
★ అందరూ టెండర్ టచ్ అంటారు
★ బాలకృష్ణగారితో మరో సినిమాలో చేయాలని వుంది
★ కాశీవీధిలో ఎప్పుడు రిలీజా అని ఎదురుచూస్తున్నారు నా అభిమానులు
★ నాది పెక్యూలియర్ పెర్సన్.

-వినత



''రండి, రండి మామయ్యగారూ! రండత్తయ్యా'' అంటూ సాదరంగా ఆహ్వానించి, వేడివేడిగా కాఫీలు అందించింది. ''ప్రయాణం బాగా జరిగిందా? స్నానాలు చేసి రండి. టిఫిన్ రెడీ!'' అంది.

రామారావుగారు, తులసమ్మ ఆశ్చర్యంగా రమనీ, ఇంటినీ మార్చి మార్చి చూసేరు. ఇల్లు బాగానే వుంది. విశాలంగా వుంది. తులసమ్మకి కిచెన్ బాగా నచ్చింది. ఇరుగ్గా లేదు. అన్ని వస్తువులూ పొందిగ్గా వున్నాయి. పిల్లలు ముద్దుగా పలకరించేరు. ఆరోజంతా పిల్లల కబుర్లతో, ముచ్చట్లతో బాగా సరదాగా గడిచిపోయింది.

మర్నాడు ఆదివారం. హడావుడి లేదు కాబట్టి నింపాదిగా లేచేరంతా. కాఫీలు అయేక తులసమ్మ అంది.

''రమా! మీ ఊర్లో పనిమనుషులు ఆలస్యంగా వస్తారేంటమ్మా ఆదివారం? ఎనిమిదవుతోంది. ఇంకా రాలేదు''

రమ నవ్వింది. ''అసలుంటేగా రావడానికి? వంటమనిషి, పనిమనిషీ అన్నీ నేనే'' అంది.

మురళి ఆశ్చర్యంగా చూసి, ''అదేంటి రమా! పనిమనిషి ఉందిగా! మనం ఊర్నించి వచ్చేక రమ్మన్నాం కదా? రాలేదా?'' అన్నాడు.

''లేదు. ఇంకో ఇద్దరు మనుషులుంటే రెట్టింపు జీతం ఇవ్వాలిట. నేనే మానిపించేసాను. ఇంకో విషయం. మన సర్వెంటు గోవిందుకి వేరే ఏదో పని దొరికిందిట. వాడూ రాడు. బాబుని క్రెచ్‌లో దింపక్కర్లేదు. ఇంట్లో అత్తయ్యగారు చూసుకుంటారు. ఈరోజు ఎలాగూ శలవే కాబట్టి కాస్త మామయ్యగారిని అలా బయటికి తీసికెళ్ళి మిల్క్‌బూత్, కూరల మార్కెట్, సూపర్ బజారు, రేషన్ షాపు అన్నీ చూపించి తీసుకురండి. అసలే ఏం తోచదంటున్నారుగా. కాస్త కాలక్షేపంగా వుంటుంది. అలాగే తిరిగి వచ్చేటప్పుడు మన బేబీ ట్యూషన్ మాస్టారితో బేబీ ఇంక రాదని చెప్పండి. దాని ఫ్రెండ్స్‌కి చెప్పండి. అంతా మనింట్లోనే మామయ్యగారి దగ్గర ట్యూషన్ చెప్పించుకుంటారు. మన అడ్రస్ ఇవ్వండి. ఈలోగా నేనూ, అత్తయ్యగారూ అంట్లు తోముకుని, టిఫిన్ రెడీ చేస్తాం. పదండత్తయ్యా'' అంటూ లేచింది రమ.

మురళి నోట మాట రాలేదు.

రామారావుగారూ, తులసమ్మా ఒకర్నొకరు చూసుకుని విచారంగా నవ్వుకున్నారు.